క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల్లో తనిఖీలు

వీఆర్ పురం: మండలంలోని ఉమ్మిడివరం, తమ్మయ్యపేట, రామవరం తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఉమ్మిడివరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఆయన వెంట ఆర్ఐ రామకృష్ణ ,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయాలి

గూడెంకొత్తవీధి: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పలు ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ పాపారావుతో కలసి జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్‌భవ, ఇళ్లపట్టాలు, వేసవిలో తాగునీటి సమస్య తదితర అంశాలపై సమీక్షించారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు


విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్యులు

అరకులోయటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం సికిల్‌సెల్ ఎనిమీయా పరీక్షలు నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోల ఆధ్వర్యంలో విశాఖలోని అజిలస్ డయాగ్నోసిస్ ల్యాబ్ సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ పీవోలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, పి.అనిత కుమారి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలను ఉల్లంఘించొద్దు

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీ అన్నవరం,గొర్లెమెట్ట,కన్నవరం, కునుకూరు గ్రామాల్లో సీఐ వెంకటరమణ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ చట్టాలను ఉల్లంఘించొద్దని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. గ్రామస్తుల సమస్యలను తెలియజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

గూడెంకొత్తవీధి: రైతు భరోసా కేంద్రాల్లో అర్హులైన రైతులందరూ వేలిముద్రలు నమోదు చేయించుకోవాలని పెదవలస పంచాయతీ సర్పంచ్ కృష్ణవంశీ అన్నారు. రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయాధికారి మధుసూధనరావుతో కలసి ఆయన ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతు భరోసా సిబ్బంది రవీంద్ర, వీఆర్వో గంగా భవానీ పాల్గొన్నారు.

బుజ్జిబాబుకు అభినందనలు

అరకులోయ రూరల్: వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా మొస్య బుజ్జిబాబు నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. తనపై ఉన్న నమ్మకంతో పార్టీ అధిష్టానం లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులతో కలిపి పనిచేస్తానన్నారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుజ్జిబాబుకు పలువురు అభినందనలు తెలిపారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం


కాలువల్లో పూడిక పనులు చేయిస్తున్న సుభద్ర

గూడెంకొత్తవీధి: పరిసరాల పరిశుభ్రతతో చాలా వరకూ వ్యాధులను దూరం చేయవచ్చునని గూడెంకొత్తవీధి పంచాయతీ సర్పంచ్ కొర్రా సుభద్ర అన్నారు. పంచాయతీ కేంద్రంలో శుక్రవారం మురుగుకాలువల్లో పూడిక తీత పనులను ఆమె ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మండల పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్, నాయకురాలు కృప, గ్రామ వలంటీర్లు సాయిపవన్, గిరి పాల్గొన్నారు.

సరికొత్తగా పీహెచ్‌సీలు

- గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలకు కొత్త రూపురేఖలు
- కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు
- అందుబాటులో కార్పొరేట్ వైద్యం
- ఆనందంలో గిరిజనం






గ్రామస్తులకు వైద్యసేవలందిస్తున్న వైద్యులు

దుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా వైద్యానికి పెద్దపీట వేసింది. కోట్లాది రూపాయలతో ఆస్పత్రుల నిర్మాణం, ఆధునాత సౌకర్యాలతో ఆధునిక వైద్యాన్ని ఉచితంగా ప్రజలకు అందజేస్తుంది. ఇంటివద్దకే వైద్యసేవలను అందుబాటులో తీసుకొచ్చింది. నాడు టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు సర్కారు వైద్యం అందని ద్రాక్షగా ఉండేది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సదుపాయలు లేక అరకొర సిబ్బందితో వైద్య సేవలు అందక గిరిజనులు నానా అవస్థలు పడేవారు. టీడీపీ పాలకులు ప్రజారోగ్యంపై విస్మరించడంతో పరిస్థితి దయనీయంగా ఉండేది. గత్యంతరం లేక అప్పులు చేసుకుని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం పొందేవారు.. చంద్రబాబు హయాంలో వైద్యం కోసం ప్రజలు పడుతున్న కష్టాలను చూసిన జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుబాటులో తీసుకురావాలని సంకల్పించారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజావైద్యానికి పెద్దపీట వేశారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని పేదల చెంతకే తీసుకొచ్చారు. దీంతో పాటు గ్రామాల్లో కొన్ని దశాబ్దాలుగా కనీస అభివృద్ధికి నోచుకోని ప్రభుత్వ ఆస్పత్రులకు జీవం పోశారు. నాడు–నేడు ద్వారా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఆధునిక సదుపాయాలు, మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా గిరిజనులకు మెరుగైన వైద్యం అందుతోంది. పీహెచ్‌సీల ఆధునీకికరణ ఇతర సౌకర్యాల కోసం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రత్యేక చొరవ చూపించారు.మండలంలోని కిల్లోగుడ, పీహెచ్‌సీకి రూ.93లక్షలు, దుంబ్రిగుడ పీహెచ్‌సీకి రూ.93లక్షలు మంజూరు చేసింది. కిల్లోగుడు ఆస్పత్రిలో మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్ పనులు, బెడ్లు తదితరు పనులు చేపట్టారు. దుంబ్రిగుడ పీహెచ్‌సీలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.93లక్షలతో అదనపు గదులు, వెయిటింగ్ హాల్, మరుగుదొడ్లు ఇతరత్రా పనులు చేయించారు. దుంబ్రిగుడ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు, స్టాఫ్ నర్సులు–నలుగురితో కలిపి మొత్తం సిబ్బంది 30 మంది ఉన్నారు. ఇక్కడి పీహెచ్‌సీ పరిధిలో 200 గ్రామాలకు చెందిన సుమారు ఆరు వేలకు పైగా ప్రజలు ఈ పీహెచ్‌సీ ద్వారా సేవలు పొందుతున్నారు. కిల్లోగుడు పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు, నలుగురు స్టాఫ్ నర్సులు కలిపి మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఈ పీహెచ్‌సీ పరిధిలో 85 గ్రామాలకు చెందిన సుమారు 3వేల జనాభా ఈ కేంద్రం ద్వారా వైద్య సేవలు పొందుతున్నారు.


కిల్లోగుడ పీహెచ్‌సీ

అన్ని వేళల్లో వైద్యసేవలు



దుంబ్రిగుడ పీహెచ్‌సీలో రోజువారీ ఓపీ పెరుగుతుంది. గర్భిణులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాం. మందులు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సేవలను అందిస్తున్నాం. 24గంటలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నాం.

– **రాంబాబు**, వైద్యాధికారి, దుంబ్రిగుడ పీహెచ్‌సీ

జగనన్నకు రుణపడి ఉంటాం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుంచి పైసా ఖర్చు లేకుండా పేదలకు గ్రామాల్లో మెరుగైన వైద్యం అందుతుంది. పీహెచ్‌సీలో వైద్యులు రోగులను బాగా చూసుకుంటున్నారు. గర్భిణులకు మరింత మెరుగైన వైద్యం అందుతుంది. మాలాంటి పేదల కోసం ఉన్నత వైద్యం ఉచితంగా అందిస్తున్న సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

– **కమల**, గిరిజన మహిళ


దుంబ్రిగుడలో గర్భిణుల కోసం నిర్మించిన బర్త్ వెయిటింగ్ హోమ్

బర్త్ వెయిటింగ్ హోమ్ సేవలు భేష్

మాతాశిశు మరణాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా బర్త్ వెయిటింగ్ హోమ్‌ల ద్వారా గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. దుంబ్రిగుడ పీహెచ్‌సీ కేంద్రం వద్ద రూ.30లక్షలతో బర్త్ వెయింటింగ్ హోమ్‌ను ప్రభుత్వం అందుబాటులో తీసుకొచ్చింది. గర్భిణులను ప్రసవానికి వారం నుంచి పది రోజులుగా ముందుగానే ఈ కేంద్రంలో చేర్పిస్తున్నారు. ఇక్కడ గర్భిణులకు ఉత్తమ పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. దీంతో పాటు గర్భిణుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పీహెచ్‌సీల్లో ప్రసవాలు సురక్షితంగా జరిగేలా చూస్తున్నారు. ప్రభుత్వం అందుబాటులో తీసుకొచ్చిన సేవలతో పీహెచ్‌సీలో ప్రసవాలు సంఖ్య పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు.

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


శ్రీరాములును సన్మానిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తదితరులు

దుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా నియామకమైన శ్రీరాములును సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ శ్రీరాములు నాలుగు దశాబ్దాలుగా రాజకీయంలో ఉంటూ మంచి నాయకుడిగా పేరు పొందారన్నారు. రెండు సార్లు సర్పంచ్‌గా , జెడ్పీటీసీగా పనిచేసి, వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం కష్టపడి పనిచేస్తున్న శ్రీరాములును అధిష్టానం గుర్తించి, నామినేటెడ్ పదవి కల్పించడం ఆనందంగా ఉందన్నారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, ఎంపీటీసీలు విజయ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కుజ్జమ్మ, నాయకులు చిరంజీవి, సింహాచలం, శెట్టి గోపాల్, కృష్ణారావు, నరసింహరావు, మోహన్‌రావు, సునీల్, మార్కెటింగ్ డైరెక్టర్ బిబిస్రాు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రోడ్‌షోను విజయవంతం చేయండి

అడ్డతీగల: మండలంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుల ఆధ్వర్యంలో ఈనెల 26న వైఎస్సార్‌సీపీ రోడ్‌షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ మద్దాల వీర్రాజు, ఎంపీపీ బొడ్డపాడు రాఘవ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రోడ్‌షో పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, సర్పంచ్ పప్పుల చిట్టెమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఎన్.మోహన్, మండల పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు పి.రాజారమేష్ పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని టేకులబోరులో పార్టీ శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గ బూత్ కన్వీనర్ తోట రాజేశ్వరరావు మాట్లాడుతూ మార్చి మొదటివారంలో కూనవరం మండలంలో జరగనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొంటారని, పార్టీ శ్రేణులంతా తరలిరావాలన్నారు. జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, మాజీ వైస్ ఎంపీపీ జి.బాబు, మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు ఇ.పూర్ణానందం, సొసైటీ అధ్యక్షుడ ఎస్.కొండలరావు, సర్పంచ్‌లు సున్నం అభిరామ్, కట్టం లక్ష్మి, నూపా వెంకన్నబాబు, నాయకులు కె.వీరాంజనేయులు, మోహన్‌రావు, పాపారావు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు. వీఆర్ పురం మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న రోడ్‌షో విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. వాహనయత్రా సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిక్కాల బాలు, ఎంపీటీసీ బందం విజయలక్ష్మి, మామిడి రాజు, ఎం.గంగుల, ఎం.మురళీ తదితరులు పాల్గన్నారు.


అడ్డతీగలలో రోడ్‌షో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


కూనవరంలో మాట్లాడుతున్న తోట రాజేశ్వరరావు


ఉపాధి వేతనదారుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి

చింతపల్లిరూరల్: ఉపాధి పనుల వేతనదారులకు పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించేందకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ కోరాబు అనూషదేవి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో చింతపల్లి గూడెం కొత్తవీధి, కొయ్యూరు మండలాల్లో 2018– 2024 వరకు ఉపాధి పనుల్లో 100 రోజులు పూర్తి చేసుకున్న వేతనదారుల కుటుంబాల్లో నిరుద్యోగ యువతకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీల పిల్లలకు ఉపాధి కల్పనకు ఉన్నతి కార్యక్రమం ద్వారా ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించడం హర్షణీయమన్నారు. దీన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చింతపల్లి ఏపీవో లక్ష్మినారాయణ మూర్తి మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు మూడు మండలాల నుంచి 180 మంది నిరుద్యోగులు హాజరయ్యారన్నారు. వీరిలో అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి వారికి వివిధ రకాల కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ సమయంలో రోజుకు రూ.272లు, ఉచిత భోజన, వసతి కల్పిస్తామన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఎంపీడీవో వీరసాయిబాబు, ఏపీవోలు రాంప్రసాద్, శ్రీనివాస్, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెనింగ్ సీడప్ జేడీఎం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూములపై తహసీల్దార్ విచారణ


రైతులను విచారిస్తున్న తహసీల్దార్ నజీముల్లాషా

చింతూరు: మండలంలోని వేగితోటకు సంబంధించిన వివాదాస్పద భూములకు సంబంధించి తహశీల్దార్ నజీముల్లాషా శుక్రవారం విచారణ జరిపారు. తమ భూములను కొందరు గిరిజనేతరులు కబ్జా చేవారంటూ ఇటీవల గ్రామానికి చెందిన కొందరు గిరిజనులు ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు ఫిర్యాదు చేశారు.

దీంతో పీవో ఆదేశాల మేరకు తహసీల్దార్ తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి వివాదాస్పద భూములపై విచారణ నిర్వహించారు. సదరు భూముల విచారణకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను పీవోకు అందచేస్తామని తహసీల్దార్ తెలిపారు.ఆర్ఐ దారయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

రాజవొమ్మంగి: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని రాజవొమ్మంగి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి తోడు వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు నాణ్యమైన సేవలందజేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సాధారణ ఆస్పత్రులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. రాజవొమ్మంగి ఆస్పత్రిలో అందుతున్న సేవలను సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలోని బర్త్ వెయిటింగ్ రూమ్‌లకు గర్భిణులను సకాలంలో ప్రసవాలకు తీసుకొచ్చేలా చూడాలని సూచించారు. కాన్పు తరువాత కూడా వారిని మూడు నుంచి నాలుగు రోజులు ఈ కేంద్రం ద్వారా వైద్యం, వసతి, భోజన సదుపాయాలు కల్పించాలన్నారు. ఆస్పత్రి కావల్సిన మరిన్ని సదుపాయాలను తెలియజేస్తే కమిటీ తీర్మానం అనంతరం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అనంతరం ఆయా ఆస్పత్రుల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. సర్పంచ్‌లు ఆగూరి శుభలక్ష్మి, మిరియాల గణలక్ష్మి, వైద్యాధికారులు డాక్టర్ సుష్మా, డాక్టర్ యామిని ప్రియ, డాక్టర్ నాగార్జున, డాక్టర్ ఉషశ్రీ, హెల్త్ ఎడ్యూకేటర్ సుధాకర్, సీహెచ్‌ఓలు దైవకృపాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు సన్మానం

అడ్డతీగల : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు గ్రామ వలంటీర్ల సన్మానం సభ జరుగుతుందని ఎంపీడీవో రంగారావు తెలిపారు. ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు చేతులమీదుగా వలంటీర్లను సన్మానించి, అవార్డులిస్తారని పేర్కొన్నారు.

61 మందికి వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి: మారుడుబాక పంచాయతీలోని మారేడుబాక, రత్నాలపేట, మంగంపాడు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారి నాగార్జున సుమారు 61 మందికి వైద్య పరీక్షలు చేశారు. 104 డీఈఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

రంపచోడవరం: జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావును ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుక్రవారం రంపచోడవరంలో కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్టీయూ నాయకుడు వేణుగోపాల్, ట్రైబల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు రాజేశ్వరరావు తదితరులు డీఈవో బ్రహ్మాజీరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావును కలిసి ఉపాధ్యాయ సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించినట్టు పలువురు నాయకులు చెప్పారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

చింతూరు: మండలంలోని ఏడుగురాళ్లపల్లి వారపు సంతలో పేగ పంచాయతీకి చెందిన లిట్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పాలిథిన్ కవర్లు వినియోగించొద్దన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలన్నారు. లిట్స్ సంస్థ డైరెక్టర్ ప్రశాంత్, యూత్ సభ్యులు శ్రీను, రాఘవ, సుమన్, భద్రయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

అడ్డతీగల : గొండోలు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 264మందికి వైద్య సేవలు అందించినట్లు ఎంపీడీవో రంగారావు తెలిపారు. వైద్యులు టి.నాగ ప్రత్యూష, ఎం. లలిత ప్రియ, ఎం.స్పందన ,పి. వెంకట్రావు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బొడ్లంక సర్పంచ్ బోనం రాఘవ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొన్నారు.

దేవీపట్నం: చినరమణయ్యపేట సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 120 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పిల్లల డాక్టర్ రాజు దేవిపట్నం, ఇందుకూరుపేట వైద్యాధికారులు మూర్తుజావలి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

సీలేరు: దారకొండ సెక్టార్ పరిధిలోని పలు గ్రామాల్లో ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మిదేవి శుక్రవారం పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పోషణ్ కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యం కలుగుతుందని, గర్భిణులు రోజూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి, సిబ్బందికి సూచనలిచ్చారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

పెదబయలు: ధ్యానంతో ఒత్తిడి దూరమవుతుందని, ప్రతి ఒక్కరూ ధ్యానం అలవర్చుకోవాలని సర్పంచ్ మాధవరావు చెప్పారు. మండలంలోని గీత పాఠశాల జ్ఞాన బోధకులు కొండయ్య, లక్ష్మినాయుడు ఆధ్వర్యంలో ధ్యానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు


పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు

మారేడుమిల్లి: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలురు ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.సత్యవేణి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యవేణి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. సమయాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ రత్నశ్రీ, కేజీబీవీ ఏస్‌వో మయూరి లక్ష్మి, ఉపాధ్యాయులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ పనులు ప్రారంభం


పాలమనివలసలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అరకులోయ రూరల్: మండలంలోని మేదర్‌సోల, చిటంగొంది, పాలమనివల గ్రామాలకు విద్యుత్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తమ గ్రామాలను పాలకులు కనీసం పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటున్నారు. తమ జీవితాల్లో విద్యుత్ వెలుగులను జగనన్న నింపుతున్నారని ఆయా గ్రామస్తులు రామన్న, అప్పన్న, గోపాల్, రామ్మూర్తి తదితరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రహదారుల నిర్మాణంతోనే ప్రగతి


రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ కాసులమ్మ తదితరులు

గూడెంకొత్తవీధి: రహదారుల నిర్మాణంతోనే గిరిజన గ్రామాల్లో ప్రగతి సాధ్యమవుతుందని ఎంపీపీ బోయినకుమారి అన్నారు. మండలంలోని వంచుల చెరపలిల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆమె శుక్రవారం ప్రారంభించారు. వంచుల ఎంపీటీసీ సరస్వతి, నాయకులు ప్రసాద్, గణపతి, రాజేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.